

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 16 ఏప్రిల్ 2025 4 పేజీలు




# నేను కొంచెం రౌడీ టైపు..

## - బీఆర్ఎస్ కార్యకర్తల జోలికొస్తే ఊరుకోను
## - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**సూర్య- బాన్సువాడ**

బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సౌమ్యుడని, నేను మాత్రం కొంచెం రౌడీ టైపేనని ఏమ్మెల్సీ కవిత అన్నారు.బాన్సువాడలో గులాబీ జెండా ఎగురవేస్తామని, బీఆర్ఎస్ పార్టీని మోసం చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బాన్సువాడ పట్టణంలో మంగళవారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ మహాసభకు ఇంటికొకరు చొప్పున తరలిరావాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మాట తప్పే ప్రభుత్వమని, ఇక్కడి నాయకులు డబ్బు కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వలస వెళ్లారని ధ్వజమెత్తారు. బాన్సువాడ నియోజక వర్గంలో బీఆర్ఎస్ కార్యక ర్తలు ధైర్యంగా ఉండాలని, కార్యకర్తల జోలికి ఎవరొచ్చినా (మిగతా 2లో)





### భూగర్భ జలాలు అడుగంటిపోతున్న సమయంలో

# రాబోయే ఎండాకాలం కొరకు ప్రత్యేక కార్యాచరణ

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో భూగర్భ జలాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.కలెక్టర్ భూగర్భ జలాల సంరక్షణ పైన మీటింగ్ నిర్వహించారు. మన జిల్లాలో భూగర్భ జలాలు చాలా వేగం గా పడిపోతున్నాయి, రాబోయే ఎండాకాలంలో భూగర్భ జలాల సంరక్షణ కోసం ఫాంపాండ్స్, బోరేవెల్ రీఛార్జ్ స్ట్రక్చర్, ఇంకుడు గుంతలు, సోక్ పిట్స్ ఎక్కువ నిర్మించాలని , వచ్చే వర్షకాలంలో ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టి భూమిలోకి ఇంకే లాగా దానికి తగిన విధంగా యాక్షన్ ప్లాన్ చేయాలని సంబంధిత డిపార్ట్మెంట్స్‌కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టరు చందర్ నాయక్ , జిల్లా భూగర్భ జల అధికారి సతీష్ యాదవ్, పీడీ DRDO సురేందర్ , SE irrigation, Municipal Commisioner రాజేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా ఉద్యాన అధికారిణి జ్యోతి, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరు అరెస్ట్...రిమాండ్

**సూర్య మాక్లూర్**

మండలంలోని చిక్లి గ్రామంలో పాత కక్ష్యలతో హత్య చేసిన నిందితులకు మంగళవారం రిమాండ్ చేసినట్లు నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ బి. శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 13న చిక్లి గ్రామంలోని సొసైటీ గోదాం దగ్గర ర్యాపని చిన్న గంగారం (48) అనే వ్యక్తిని ట్రాక్టర్‌తో డి కొట్టి హత్య చేసిన విషయం తెలిసిందే. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మృతుడు ర్యాపని చిన్న గంగారాం , ఏ2- నిందితుడు ఎడగొట్టి ప్రసాద్‌కు సంబందాలు లేవు.మృతునికి ఉన్న అప్పుల కారణంగా, అతనికి ఉన్న వ్యవసాయ భూమిని అమ్మకానికి పెట్టగా, ఏ1 - కారం నవీన్ (33) దానిని ఏ2 ప్రసాద్ (34). చెప్పిన విదంగా, సమకూర్చినటు వంటి డబ్బులతో కారం నవీన్ తన బావ నీరడి ముత్తెన్న పేరు మీద కొని, అసైన్మెంట్ భూమి అయినందున బాండ్ పేపర్ రాసుకునే క్రమంలో ఏ1 - కారం నవీన్, ఏ2- ప్రసాద్ తరపున భూమి కొంటున్న విషయం తెలుసు కున్న మృతుడు కారం నవీన్‌తో వాదించి, బాండ్ పేపర్ రాశి ఇవ్వకుండా కారం నవీన్‌తో గొడవ పడినాడు. అప్పటి నుండి కారం అట్టి భూమిని తన అదినంలో ఉంచుకుని పంట పండించుకోగ, కోత సమయంలో మృతుడు అట్టి పంటను నాశనం చేసేవాడు. ఇదే విషయం ఊరి పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడిన పరిష్కారం కాలేదు. కారం నవీన్ యొక్క వ్యక్తి గత (మిగతా 2లో)




# అందుబాటులోకి రాని మాత శిశు సంక్షేమ ఆస్పత్రి

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ జిల్లా జనరల్ ఆస్పత్రికి నిత్యం వేల సంఖ్యలో రోగులు వస్తుంటారు. వందల మంది గర్భిణులు చికిత్స పొందుతూంటారు. అయితే రోగుల తాకిడితో గర్భిణులు, బాలింతలు, ఇబ్బం దులు పడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గర్భిణులు, చిన్నారులకోసం ప్రత్యేకంగా మాత శిశు సంక్షేమ కేంద్రాన్ని నిర్మించారు. పనులు పూర్తయి కొన్ని నెలలు గడుస్తున్నా ఇంకా సేవలు మాత్రం ప్రారంభం కాలేదు, త్వరగా అందుబాటులోకి సేవలు ప్రారంభించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.






# బోనమెత్తిన పోచారం..

**సూర్య- బాన్సువాడ**

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని 12 వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో మంగళవారం జరిగిన బోనాల పండుగ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజులు బోనం ఎత్తుకొని అమ్మవారికి బోనం సమర్పించారు.ఈ సందర్భంగా అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని,ప్రతి ఒక్కరికి ఆ తల్లి దీవెనలు లభించాలని నాయకులు పూజలు నిర్వహించారు. ఈ బోనాల పండుగ వేడుకల్లో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వచ్చే నెలలో 10 లక్షల మందితో బీసీల యుద్ధ భేరి

## - జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బీసీ రిజర్వేషన్ పెంపు కోసం 3 దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నాం. అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ హామీని అమలు కోసం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో బీసీ బిల్లుకు చట్టం చేసి ఆమోదింపజేసింది. ఇది బిసిల విజయానికి మొదటి మెట్టు.బీసీ బిల్లు పాక్షికంగా మాత్రమే అమలైంది. సంపూర్ణంగా అమలు కావాలంటే కేంద్రంలోని బీజేపీ పెద్దల నిర్ణయం జరగాలి. రాష్ట్రాలు అసెంబ్లీలో ఆమోదం చేసిన బిల్లులకు కేంద్రం విలువ ఇవ్వాలి.అలా చేయకపోతే ప్రజాస్వామికి మాయని మచ్చ అన్నారు.ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతీయ జనగణలో బిసిల జనగణన చేపట్టాలి.నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకే చెప్పిన బీజేపీ ఇప్పుడు బీసీ జనగణనకు ఒప్పుకోవడం లేదన్నారు.జాతీయ బీసీగణన జరగాలి అంటే



దేశ సమగ్రత దెబ్బ తింటుందని అంటున్నారు.అన్ని వర్గాలకు కులగణన చేసి బీసీ కులగణన జరగాలి అంటేనే దేశ సమగ్రత దెబ్బ తింటుందా అన్నారు.బిసిల లెక్క లేకపోవడం వల్లనే రిజర్వేషన్లు అమలు కావడం లేదు.బిసిలు దేశ పౌరులు కాదా.. బిసిలపై ఎందుకు వివక్ష.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ 100 శాతం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం తమ అధికారాలన్ని ఉపయోగించాలి. మూడు రోజుల క్రితమే బీసీ బిల్లుకు గవర్నర్ ఆమోద ముద్ర వేసి రాష్ట్రపతికి పంపించారు. రాష్ట్రపతి ఆమోదించిన బిల్లును ఆపే హక్కు లేదని సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు చెప్పింది. వెంటనే కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లుకు ఆమోద ముద్ర వేసి బిసిలకు న్యాయం చేయాలితెలంగాణ అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం పొందినప్పుడు బీజేపీ ఎమ్మెల్యేలు ఎందుకు వ్యతిరేకించలేదుఅంటే జాతీయ పార్టీకి రాష్ట్ర నాయకులకు ఒకే విధానం లేదాబిసిలు లేనిదే దేశం లేదు. బిసిల అభివృద్ధిగా కాకుండా బిసిల అభివృద్ధి దేశ అభివృద్ధిగా చూడాలిఈ కార్యక్రమంలోబీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనం గంగాధర్,రాష్ట్ర కార్యదర్శి నాగరాజ్ గౌడ్, ఉపాధ్యక్షులు మోహణాచారి,హజీజ్,మధు,భాస్కర్ గౌడ్,అంబెద్కర్ సంఘం అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న,శ్రీనివాస్ గౌడ్,దాసరి గంగాధర్,హైమద్, రవి,విజయలక్ష్మీ,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## షబ్బీర్ అలీకి మంత్రి పదవి రావాలని కాంగ్రెస్ నాయకుల బడపహాడ్ యాత్ర..

**సూర్య రాజంపేట**

రాజంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుని ఆధ్వర్యంలో, %చీూఖ×% మండల అధ్యక్షుడు జమీల్ నాయకత్వంలో మంగళవారం బడపహాడ్ యాత్ర చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు మద్దతుగా, మైనారిటీ సలహాదారుగా ఉన్న మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ గారికి తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీ కోటాలో మంత్రి పదవి రావాలని భగవంతుని కోరుతూ ఈ మొక్కుబడి యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, యువ నాయకులు కలిసి మోకాళ్ళపై గుట్టపైకి ఎక్కి భగవంతుడిని ప్రార్థించారు. షబ్బీర్ అలీ సేవలు, వారి సమాజం కోసం చేసిన కృషిని గుర్తించి అధిష్టానం మంత్రి పదవిని ఇవ్వాలని ఆకాంక్ష వ్యక్తమైంది. ఈ యాత్రలో మైనారిటీ నాయకులు షాదుల్, %చీూఖ×% గ్రామ అధ్యక్షుడు రహమత్, యువ నాయకులు సల్మాన్, అదాం అలీ, సోషల్ మీడియా ఇన్‌చార్జి అమన్ తదితరులు పాల్గొన్నారు.ఇది పార్టీ నైతిక విలువలకు, నాయకుల సమిష్టి విశ్వాసానికి నిదర్శనమని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన మాజీ వార్డ్ మెంబర్ ఇమ్రాన్ అలీ. నాయకులు పాల్గొన్నారు..

## మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎంపిఓ

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ మండలంలోని కోర్పోల్ గ్రామాన్ని ఎంపీఓ మలహరి సందర్శించారు .మంగళవారం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని మధ్యాహ్న భోజ నిర్వాహకులకు సూచించారు. గ్రామంలో కంపోస్ట్ షెడ్, క్రిమిటోరియం,పల్లె ప్రకృతి వనం,నర్సరీని పరిశీలించారు.నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కను కాపాడాలన్నారు.గ్రామంలో పారిశుద్ధ్యం లేకుండా ఎప్పటికప్పుడు మురికి కాలువలను శుభ్రం చేయాలని కార్యదర్శికి ఆదేశించారు.అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులు పరిశీలించారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శి రవికాంత్,ఉపాధి హామీ క్షేత్రస్థాయకుడు ఉమాకాంత్,నర్సరీ నిర్వాహకులు ఉన్నారు.

## చట్ట విరుద్ధంగా విడీసీ చర్యలు బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు మంద ప్రభాకర్

**సూర్య ఏర్గట్ల**

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో గీతా కార్మికులకుటుంబాలపై స్థానిక గ్రామకమిటీ సభ్యులు గౌడ వృత్తిని అడ్డుకో వడం, మహిళలను ఆలయంలోనికి రానివ్వకపోవడం చాలా దుర్మార్గమని విడీసీల పేరుతో కొంతమంది రాజ్యాంగానికి విరుద్ధంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మండిపడ్డారు.ఏర్గట్ల మండలం తాల్లారాంపూర్ లో స్థానిక గౌడ సంఘ భవనంలో సోమవారం రాత్రి నిర్వహించిన బాదిత గీతా కార్మికుల సమావేశంలో మంద ప్రభాకర్ తన పార్టీ సభ్యులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘ సభ్యులకు జరుగుతున్న అన్యాయం గురించి గౌడ సంఘం మహిళలకు జరిగిన అవమానం గూర్చి వివరంగా తెలుసు కున్నారు. డాక్టర్ ఆర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధంగా ఈ విడీసీలు వృత్తిదారులపై పెత్తనం చలాయిస్తూ వృత్తి పనులు సాగిస్తున్న ఎందరినో ఇబ్బందులకు గురి చేస్తున్నారని వీరిపై ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని కోరారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికితీసుకెళ్తామని విడిసిలకు హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గౌడ సంఘ సభ్యులు,బీఎస్పీ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సన్ రైస్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా సంవత్సరాది పండుగ.

**సూర్య - బాన్సువాడ**




బాన్సువాడ నియోజక వర్గంలోని సన్ రైస్ స్కూల్ ఆధ్వర్యంలో సంవత్సరాది వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ట్రస్మా ప్రతినిధులు విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు అలరించాయి. ఆయా తరగతులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమములో ట్రస్మ రాష్ట్రాధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి, బాన్సువాడ ట్రస్మ అధ్యక్షులు పాశం రాజిరెడ్డి, కార్యదర్శి లడ్డూ, సన్‌రైజ్ స్కూల్ ప్రిన్సిపాల్ జల్లా లావణ్య ,కరస్పాండెంట్ సింగం సంతోష్ , పాఠశాల డైరెక్టర్లు వేణుగౌడ్, గణేష్, నాగరాజు, నందకుమార్,విట్టల్,దీరజ్,సాయి లు, పరంధాములు, విద్యార్థులు,తల్లిదండులు,గ్రామపెద్దలుపాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన భాస్కర్ గౌడ్ పై దాడి చేసిన వడ్ల కాశీరాం పై కేసు నమోదు చేసినట్లు నిజాంసాగర్ ఎస్ఐ శివక ుమార్ మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మల్లూరు గ్రామంలో సోమవారం కుస్తీ పోటీలు జరిగాయని ఆ కుస్తీ పోటీల వద్ద కు అదే గ్రామానికి చెందిన వడ్ల కాశీరాం, హాజీ,శీతల శ్రీనివాస్, ఒంటరి నారాయణరెడ్డి లు మద్యం సేవించి వచ్చి కుస్తీ పోటీ లను జరగనీయకుండా అడ్డుపడగా ఆ సమయంలో గడ్డమీది భాస్కర్ గౌడ్ ఎందుకు గొడవ పడుతున్నారని అడగగా అదే రోజు సాయంత్రం వడ్ల కాశీ రాం భాస్కర్ గౌడ్ పై కమ్మ కత్తితో దాడి చేయగా రక్త గాయం అయినదని భాస్కర్ గౌడ్ భార్య ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## నేను కొంచెం రౌడీ టైపు..

(మొదటి పేజీ తరువాయి)

ఊరుకోనని హెచ్చరించారు. నేను కొంచెం రౌడీనే తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తి లేదన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు అరాచకం చేయలేదని, ప్రజలకు మంచి, అభివృద్ధి చేశామన్నారు. కొందరు పార్టీ మారినంత మాత్రాన మా కార్యకర్తలను భయపట్టిస్తే భయపడేది లేదని హెచ్చరించారు. కార్యకర్తలను భయపెట్టే వారి పేర్లు పింక్‌బుక్‌లో రాసుకుంటున్నామని ఎవర్ని వదిలి పెట్టేది లేదని, కార్యకర్తలకు అండగా ఉంటానని ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు.15 నెలలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

## హత్య కేసులో ఇద్దరు అరెస్ట్...రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

విషయాల గురించి, మృతుడు ఊరి పెద్దల ముందట, అడ్డాల దగ్గర కించపరిచే విదంగా మాట్లాడి పరువు తీశాడు. దింతో కారం నవీన్,ప్రసాద్ యొక్క ప్రోత్సాహంతో ఈ నెల 13 వ తేదీన మృతుడు,కారం నవీన్ తో గొడవ పడి అడ్డగించాడు. అదే రోజు పెద్దల సమక్షంలో భూమి విషయం సొసైటీ ముందర మాట్లాడుతున్న సమయంలో కారం నవీన్ మృతున్ని చంపాలనే ఉద్దేశంతో తన యొక్క ట్రాక్టర్ తో మృతుడి ని డీ కొట్టి అతని మరణానికి కారణం అయ్యాడు.నేరం నందు ఉపయోగించిన ట్రాక్టర్ ను స్వాధీనపరుచుకొని నిందితులను రిమాండ్ కు తరలించారు. కేసు చేధనలో కీలక పాత్ర పోషించిన సిఐ బి. శ్రీనివాస్,మాక్లూర్ ఎస్సై రాజశేఖర్, సిబ్బందిని అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ ఎల్.రాజా వెంకట్ రెడ్డి అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని పైలట్ గ్రామంగా ఎంపికైన సుల్తాన్ నగర్ లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మండల ప్రత్యేక అధికారిని ప్రమీల మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణ ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారిని ప్రమీల మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్, ఉపాధి హామీ పనులలో జరుగుతున్న పనులు, గ్రామాల్లో వేసవికాలం దృశ్య తాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో గంగాధర్, తహసిల్దార్ బిక్షపతి, పంచాయతీల కార్యదర్శిలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత శిక్షణ ఉపాధి అవకాశాలు..

**సూర్య రాజంపేట**

గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని ప్రతి రాజంపేట మండలంలో కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళలకు 30 రోజుల ఉచిత శిక్షణ అందించనున్నారు. కేవలం కుట్టు శిక్షణ మాత్రమే కాకుండా, డిజిటల్ అవేర్నెస్, సైబర్ ఫ్రాడ్స్ గురించిన అవగాహన కూడా ఇవ్వనున్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికేట్ కూడా అందించబడుతుంది. అర్హత కలిగిన వారికి సబ్సిడీపై కుట్టు మిషన్లు కూడా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ స్వరాజ్య సంస్థ అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ, "ప్రతి మహిళా అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళ సాధికారత కోసం గ్రామ స్వరాజ్య సంస్థ పని చేస్తోందని" తెలిపారు. ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ, "ఇది ఒక అరుదైన అవకాశం. ప్రతి మహిళా వినియోగించుకోవాలి," అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్వరాజ్య సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ పప్పుల సుధాకర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సలేంద్ర కుమార్, ప్రాజెక్ట్ మేనేజర్ పోలీస్ మాధవి తదితరులు పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ కోసం జిల్లా కోఆర్డినేటర్ వెంకట లక్ష్మిని సంప్రదించవచు.



# గత ప్రభుత్వం కాదు – ఇది ప్రజా ప్రభుత్వం

## - బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ వెల్లడి

సూర్య మోర్తాడ్

గత ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలు, బెదిరింపులతో, ప్రజలను ముప్పు తిప్పాలు పెట్టిన మీరు ప్రజా ప్రభుత్వం పై విమర్శలు, ఆరోపణలు, చేసే అర్హత మీకు ఉందా అని బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో మంగళవారం ప్రత్యేకంగా విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గతంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల మంజూరు కోసం ప్రజలు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి ముందు గంటల తరబడి వేచి ఉండి నానా తంటాలు పడాల్సి వచ్చేదన్నా రు. ఒకవేళ లబ్ధిదారుడు చెక్కు మంజూరు చేయించుకోవాల ంటే సంబంధిత మండల నాయ కుడు లేనిది సంతకం పెట్టేవారు కాదన్నారు. ఇలా పేద నిరుపేదలకు నరకం చూపించిన మీరు, ఇప్పుడు నీతి వాక్యాలు చెబితే ఎలా ఉంటుందని ప్రశ్నించారు. నిజంగా ప్రజాసేవ చేయాలనుకుం టే నియోజకవర్గం పరిధి గ్రామాల ప్రజలకు మంజూరైన చెక్కులు 513 గడువు ముగిసే దాకా ఎందుకు పట్టించుకోలేదన్నారు. మంజూరైన చెక్కుల గడువు ముగిసే దాకా కాలయాపన చేసి ప్రభుత్వాన్ని బదనాము చేసి ప్రజలకు ఇది సాకుగా చూపాలని చెసే ప్రయత్నం ఎంత మట్టు కు సమంజసం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలులో కానీ ఏదైనా తప్పులు దొర్లిన వాటిని ఎత్తిచూపి సూచనలు అందించాల్సింది పోయి, కేవలం విమర్శలు




చేయడం, కాంగ్రెస్ పార్టీని ప్రజల ముందు దోషిగా నిలబెట్టాలని, ప్రయత్నం ఇంకెన్ని రోజులు చేస్తారని ఎమ్మెల్యే ను ప్రశ్నించారు. ప్రజా పాలనలో ప్రజలు స్వేచ్ఛగా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతూ సంతోషంగా ఉన్నారన్నారు. బాల్కొండ ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి గెలిచినప్పటి నుండి ప్రోటోకాల్ గౌరవం కాంగ్రెస్ పార్టీ ఇస్తుందన్నారు. కానీ ఆయన కాపాడుకోవడంలో విఫలం చెందారన్నారు. బిఆర్ ఎస్ పార్టీ అవినీతి పాలనను కూకటి వేళ్లతో పెకిలించి, ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు.

**- ప్రభుత్వ ఇసుక క్వారీల ఏర్పాటు**

తొందరలోనే ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వంతో మాట్లాడి ప్రభుత్వపరంగా ఇసుక క్వారీలను అనుమతితో ఏర్పాటుచేసి తక్కువ ధరకే ఇసుక ప్రజలకు అందేలా చర్యలు తీసుకోబోతున్నట్లు సునీల్ కుమార్ స్పష్టం చేశారు. గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం పరిపాలనలో ఇసుక కొనాలంటే భయపడే పరిస్థితులు ఉండేవన్నారు. గతంలో ఒక్కో ట్రాక్టర్ ఇసుక కు 5500 నుండి 6000 రూపాయలు వసూలు చేశారన్నారు. ప్రజలను నిట్ట నిలువునా దోపిడీ చేసి వచ్చిన కాడికి దండుకున్న విషయం మరిచిపోయారా అని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు మేలు చేద్దామనే ఉద్దేశంతో ఇసుక ధరలను తగ్గించడం జరిగిందన్నారు. నియోజకవర్గం పరిధిలో ప్రస్తుతం ఒక్క ట్రాక్టర్కు ధర 2300 నుండి 3300 వరకు దూరాన్ని బట్టి ఇసుక సరఫరా జరుగుతుంటే ఓర్వలేక ఇది కూడా రాజకీయం చేయడం సబబు కాదన్నారు. గృహ అవసరాల కోసం ప్రజలు సంతోషంగా ఇసుకను కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇలా సామాన్యుడికి అందుబాటు లోకి ఇసుక ధరలను తగ్గించి సామాన్యుడి ఇంటి కల నెరవేరేలా ప్రయత్నం చేస్తుంటే పనిగట్టుకుని లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో వేల్పూర్ మండలం పరిధి అమీనాపూర్, పడగల్, అంక్సాపూర్, గ్రామాలకు గాను ప్రభుత్వ ఇసుక క్వారీలు ఏర్పాటు అనంతరం కేవలం 2500 కే ఇసుక సరఫరా అయ్యేటట్లు చూస్తామన్నారు. ఈ విషయమై ప్రభుత్వంతో మాట్లాడి తదుపరి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం పై విమర్శించడం మానుకొని, సాధ్యమైతే ప్రజలకు మేలు జరిగే వాటిపై దృష్టి పెట్టి సలహాలు, సూచనలు, ఇవ్వాలని సునీల్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సమావేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై ఆగిపోయిన ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్

### - ఇబ్బందులు ఎదుర్కొన్న వాహనదారులు

సూర్య ఆర్మూర్




ఆర్మూర్ పట్టణంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ నుంచి నిజామాబాద్ కు వెళ్తున్న ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్ ఒక్కసారిగా జాతీయ రహదారిపై ఆగిపోయింది. నిజామాబాద్2 డిపోకు చెందిన ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్ ఆర్మూర్ నుండి నిజామాబాద్ కు ఉదయం ఎనిమిది గంటలకు ప్రయాణికులతో బయలుదేరింది. బస్టాండ్ నుండి బయటకు వెళ్లిన తర్వాత జాతీయ రహదారి పైకి రాగానే నడిరోడ్డుపై ఒక్కసారిగా ఆగిపోయింది. రోడ్డులో అడ్డంగా నిలిచిపోవడంతో ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సుమారు గంటన్నర పాటు రోడ్డుపై బస్సు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇతర బస్సులలో వెళ్లిపోయారు. ఆర్టీసీ సిబ్బంది ఆందోళన గురయ్యారు. అనంతరం చార్జి చేసిన బ్యాటరీ సహాయముతో బస్సును తరలించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఎలక్ట్రిక్ బస్సు అర్ధాంతంగా నడి రోడ్డుపై ఆగిపోవడంతో ప్రయాణికులు, ప్రజలు అవాక్కయ్యారు. ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యమా లేక ముందు జాగ్రత్త చర్యగా చేపట్టని చార్జ్ లేని కారణమా అర్థంకాని పరిస్థితి నెలకొంది. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో నిలిచిపోవడంతో కొంతమేరకు ఇబ్బందులకు గురయ్యారు, అదే దూర ప్రాంతంలో బస్సు మురాయిస్తే పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నించారు. ఏదేమైనప్పటికీ ఆర్టీసీ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

## ఇసన్నపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సూర్య- బిక్కనూర్



మండలంలోని పెద్దమల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ పరిధిలోని ఇసన్నపల్లిలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలగోని రాజాగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గుడిసె విట్టల్, మండల మాజీ వైస్ చైర్మన్ గుడిసె యాదగిరి, సర్పంచుల ఫోరం మాజీ కార్యదర్శి గుడిసె రాములు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు తిరుమల స్వామి, యాదగౌడ్, సొసైటీ సీఈఓ మోహన్ గౌడ్, రైతులు పాల్గొన్నారు

## అధైర్యపడవద్దు... అండగా ఉంటాం

సూర్య - బాన్సువాడ.



బి ఆర్ ఎస్ కార్యకర్తలు అధైర్య పడవద్దని అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం బాన్స్వాడ పట్టణంలోని భారత్ గార్డెన్ లో నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ఆయన విచ్చేసి మాట్లాడారు. పార్టీ కార్యకర్తలకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని చెప్తున్నారు అని, దమ్ముంటే తన కాల్ చేయాలన్నారు. రాజకీయ లబ్ధి కోసం పార్టీలు మారు వ్యక్తుల్ని గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ ప్రాంత నాయకుడు పులి కాదు తినమెరి గిన గండు పిల్లి అని విమర్శించారు. కార్యకర్తలను భయపెట్టే అధికారులు, ప్రజా ప్రతినిధులను ఎవరిని వదిలిపెట్టలేదు అని, పింక్ బుక్ లో రాసుకుం టున్నామన్నారు. క్రషర్లు, ఇసుక క్యారీలుకు అమ్ముడుపోయాడని విమర్శిం చారు. గులాబీ సైన్యం 60 లక్షల ఉందని, ఎవరు ఎవరికి భయపడవద్దన్నారు. ప్రజలం దరూ సారే కావాలి కారే రావాలి అంటున్నారని, 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పనితీ రుతో విసిగిపోయారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బాన్సువాడలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి లక్షకు పైగా మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ నాయకుల చేరిక

సూర్య ఏర్గట్ల




నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజారం సహదేవ్, బిఆర్ ఎస్ నాయకులు ఇబ్రహీంపట్నం చిన్న భూమన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోళ శివకుమార్ ఆధ్వర్యంలో బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం సహదేవు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో పని చేశామని ఇప్పుడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి యొక్క ప్రజా రంజక పాలనకు ఆకర్షి తులమై కాంగ్రెస్ పార్టీలో చేరు తున్నామని అలాగే బాల్కొండ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బాష వేణు యాదవ్, కమ్మర పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెండ్ల రాజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పన్నాల నర్సారెడ్డి, ముస్కు మోహన్, బద్దంలింగారెడ్డి, దండబోయిన సాయన్న, దండేబోయిన ఆశన్న, ఎనుగంటి నరసయ్య, దండబోయిన సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

సూర్య బాల్కొండ



ఈ దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డ నుండి అనేక రకాలుగా భారత రాజ్యాంగని అంబేద్కర్ ని అవమాన పరుస్తున్నారు. ఒకపక్క పార్లమెంటులో దేశ కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నీ అవమానపరిచారు. చట్టసభలలో అంబేద్కర్ ని అవమానపరుస్తూ మరోపక్క అంబేద్కర్ విగ్రహ శుద్ధి పేరుతో బీజేపీ నాయకులు అంబేద్కర్ విగ్రహాలను తాకినందుకు నిరసనగా బాల్కొండ మండల కేంద్రాలలో బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి శుద్ధి చేసి పాలాభిషేకం చేసి పువ్వుల మాల వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ లో అగ్ని ప్రమాదం

సూర్య- మోపాల్



నిజామాబాద్ నగరంలోని ప్రగతి నగర్ లో మంగళవారంమధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రగతి నగర్ లోని గ్యాస్ ఏజెన్సీ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దింతో మంటలు చుట్టు పక్కల వ్యాపించాయి.సమాచారం అందుకున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. దింతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఫైర్ స్టేషన్ ఆఫీసర్ నర్సింగ్ రావు. లీడింగ్ ఫైర్ పైటర్ ఏసురత్నం, సిబ్బంది గణేష్, సాయిలు, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష

సూర్య రెంజల్

వాహనాల తనిఖీ చేపట్టిన సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి జైలు శిక్ష పడినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని చౌరస్తాలో వాహనాల తనిఖీ చేపడుతున్న సమయంలో మద్యం తాగి వాహనాన్ని నడిపిన మధుకర్ కాంబ్లి మహారాష్ట్రకు చెందిన వ్యక్తి తోపాటు మరొకరిని బోధన్ కోర్టులో హాజరు పరచగా ఒకరికి జైలు శిక్ష మరొకరికి 4000 రూపాయలు జరిమానాలను బోధన్ సెకండ్ క్లాస్ జడ్జి శ్రీ శేష తల్ప విధించినట్లు ఎస్సై తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారుడికి అందజేసిన మండల కాంగ్రెస్ నాయకులు

సూర్య,బీర్కూర్



బీర్కూరు మండల కేంద్రంలోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారుడికి కాంగ్రెస్ నాయకులు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితులై నటువంటి చామకూర నాగమణి కుటుంబ సభ్యులకు 60 వేల రూపా యల చెక్కును అందజేశారు. బాధితులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సందీప్, శశికాంత్, అరీఫ్, మన్నాన్, కోరేమే రఘు,శివాజీ తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలి

సూర్య- బిబిపేట్/ బిక్కనూర్




వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ గురువారం మండల కేంద్రంలోని వాసవి క్లబ్ భవనంలో ఆర్వీఎం హాస్పిటల్ , వాసవి క్లబ్, వీటి ఠాకూర్ మెమోరియల్ సహకారంతో మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు బాసెట్టి నాగేశ్వర్ చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రమేష్, ఆర్ వి ఎం ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ సంతోష్, మురళి తదితరులు పాల్గొన్నారు

# 27న చలో వరంగల్ సభకు కార్యకర్తలు తరలి రావాలి

## - జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే

**సూర్య నిజాంసాగర్**

ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ రజతోత్సవ సభకు జుక్కల్ నియోజకవర్గం నుండి కార్యకర్తలు భారీగా తరలిరావాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే అన్నారు. మంగళవారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ రజతోత్సవ సభకు గ్రామాల నుండి కార్యకర్తలను తరలించే ఏర్పాట్ల గురించి కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ లో కెసిఆర్ తలపెట్టిన బి ఆర్ ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ రజోత్సవ సభకు జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి సుమారు 3 వేల మందికి పైగా కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సభకు కార్యకర్తలు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటికీ రుణమాఫీ మొత్తం పూర్తి చేయలేదని కొందరికి మాత్రమే రుణమాఫీ చేసి అందరికీ పూర్తి చేసినట్లు చెబుతుంది అన్నారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. అర్హత ఉండి రుణమాఫీ లిస్టులో పేర్లు తప్పు పడ్డ రైతులకు సమస్యను పరిష్కరించే మార్గం ఇప్పటి వరకు ప్రభుత్వం చూపలేదు అన్నారు. రుణమాఫీ లిస్టులో ఒకరి పేరు బదులు వేరే రైతు పేరు పడడంతో కొందరు రైతులకు రుణమాఫీ జరగ లేదని ఆ సమస్యను పరిష్కరించి వారందరికీ రుణమాఫీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సాంకేతిక సమస్యలు సాకుగా చూపి రైతుల రుణమాఫీ ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం చూస్తుందన్నారు.రైతు భరోసా కొందరికి వచ్చిందని ఇంకా చాలామంది రైతులకు రావాల్సి ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అత్తకు 4000 పెన్షన్ కోడలుకు రెండున్నర వేలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదు అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచిన ఇప్పటివరకు ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ హామీ పూర్తి కాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పూర్తి చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి దుర్గా రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మనోహర్, బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గైని విట్టల్, మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, మల్లూరు సొసైటీ చైర్మన్ కళ్యాణి విట్టల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు, మాజీ కో ఆప్షన్ నెంబర్ హైమద్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశం, లతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగన్ వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం

**సూర్య మోర్తాడ్**



చిన్నారులకు, పోషక ఆహా రం తో పాటు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆరోగ్య వంతంగా ఉండేలా ప్రతి అంగన్వాడీ కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎస్ సి డి పి ఓ జ్ఞానేశ్వరి అన్నారు. మండ లం పరిధిలోని సుంకేట్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో నిర్వహి స్తున్న పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రా న్ని పరిశీలించి పలు సూచనలు అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంతో పాటు చిన్నారులకు చిన్నపాటి క్రీడలను ఆడిస్తూ, వారిని క్రీడాకారులుగా తీర్చే ప్రయత్నం చేయాలన్నారు. అంతేకాకుండా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ వారు ఆరోగ్యకరంగా ఉండేలా ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తూ జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ప్రసవాలు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రి లోనే జరిగే విధంగా గర్భిణీ స్త్రీలతో మాట్లాడి, ఒప్పించి, ప్రసవాలు జరిగేటట్లు చూసే బాధ్యత అంగన్వాడి కార్యకర్తలు తీసుకోవాలని అన్నారు. ప్రసవించిన అనంతరం తల్లి, బిడ్డ ఆరోగ్య పరమైన బాగోగులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. కాగా కిశోర బాలికలకు నిరంతరం వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. ముందుగా అంగన్వాడి కేంద్రానికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, అన్న ప్రసాదంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం, పౌష్టికాహారాన్ని అందజేశారు. కిశోర బాలికలకు రక్త పరీక్షలు చేశారు. పోషణ పక్షం కార్యక్రమం లో భాగంగా అంగన్వాడి కేంద్రానికి వచ్చిన వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్ వైజర్ మంజుల, బ్లాక్ కోఆర్డినేటర్ ప్రశాంత్, మాజీ జిల్లా అంగన్వాడి కార్యకర్తల అధ్యక్షురాలు కైరి దేవగంగు, అంగన్వాడి కార్యకర్తలు సుజాత, పుష్ప, స్వప్న, ఆయాలు పాల్గొన్నారు.

## కూడలి పేరు మార్పుకు - నిరసనగా రాస్తా రోకో

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ నగరం లోని గోల్డెన్ జూబ్లీ చౌరస్తా లో కూడలి పేరు మారుస్తూ బోర్డు ఏర్పాటు చేయడా న్ని నిరసిస్తూ గాజులపేట్, బురడి గల్లికి చెందిన మేదరి, మున్నూ రుకాపు, మంగలి కులస్తులు రాస్తా రోకో నిర్వహించారు. ఘటన స్థలానికి సీఐ శ్రీనివాస్ రాజు, చేరుకొని ఆందోళన చేస్తున్న వారిని సముదయించి రాస్తా రోకోను విరమింప జేశారు. 2టౌన్ ఎస్సై యూసర్ అరపత్, ఐదవ టౌన్ ఎస్సై గంగాధర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో త్వరలో ఉప ఎన్నిక

### - మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

**సూర్య- బాన్సువాడ.**



బాన్సువాడకు త్వర లో ఉప ఎన్నిక రావ డం ఖాయమని, పోచా రం ఘోరంగా ఓడడం, డిపాజిట్లు కూడా గల్లం తు అవుతాయని మాజీ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్ జోష్యం చెప్పారు.మంగళవారం బాన్సువాడలో నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ఆయన విచ్చేసి మాట్లాడారు. ఊసరవెల్లి రాజకీయాలలో ఆరితేరిన పోచారాన్ని బాన్సువాడ ప్రజలు ఓడకొట్టడం ఖాయమన్నారు. పోచారం అడిగిందే తడువుగా కోట్ల రూపాయలు మంజూరు చేయించి బాన్సువాడను అభివృద్ధి పరచడానికి కారకుడైన కేసీఆర్ని పోచారం మోసం చేశాడన్నారు. కార్యకర్తలు అందరికీ అండగా ఉంటామని ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడే నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పేరోజులొచ్చాయి అన్నారు. కెసిఆర్ పాలన స్వరయుగ మైతే రేవంత్ పాలన దరిద్రమన్నారు. 27వ తేదీ వరంగల్లో జరిగే పార్టీ రజితోత్సవ సభకు నియోజకవర్గం నుంచిఇంటికిఒకరుతరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాన్సువాడ మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ జుబేర్, నాయకులు మోచి గణేష్, రమేష్ యాదవ్, నరసింహ గౌడ్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ జైలు శిక్ష

**సూర్య - నవీపేట్**



మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల క్రితం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన పురం అశోక్ (35) అభంగపట్నం, దాసరి కొండల్ రావు (35) ప్రకాశం జిల్లా. ఇద్దరిని మంగళవారం కోర్టులో హాజరు పరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ స్టేట్ మెజిస్ట్రేట్ అయిన నూర్జహాన్ బేగం ఒక్కొక్కరికి రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగి వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ పిల్లలు వాహనాలు నడుపుతూ దొరికితే సంబంధిత వాహన యజమానిపై కేసులు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేస్తామని తెలిపారు.

## మినీ ట్యాంక్ వద్ద జ్యోతిబా పూలే,సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా మహాత్మ జ్యోతి బాపూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ మహేష్ కు మంగళ వారం బహుజన సమాజ్ బహుజనుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నీ పెద్ద చెరువు దగ్గర మినీ టాంక్ బండ్ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే,విగ్రహాలు ఏర్పాటు చెయ్యాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మర్లు సాయి బాబా, బీసీ నాయకులు కుశల కంటి సతీష్,లు , మాట్లాడుతూ బ్రిటిష్ ఇండియాలో కొందరికి మాత్రమే హక్కులు ఉండేవి కానీ. ఆయన పోరాటం వల్ల అందరికీ హక్కులు ఏర్పడ్డాయి ఆయన చేసిన త్యాగాలకు బహుజనులకు. అక్షరమే ఆయుధం. చదువుతోటే జ్ఞానం ఎన్నో పాఠశా లలు నిర్మించారు ఎన్నో పుస్తకాలు రాసిన వ్యక్తి. కుల విపక్ష మీద. సామా జికంగా. పోరాడిన ఎన్నో సంస్థలు నిర్మించిన.మహావ్యక్తి మహాత్మ జ్యోతిబా పూలే జీవిత కాలమంతా ప్రజల సేవ చేశారు అనాధల.కొరకు ఆశ్రమా లు కట్టించి .అనాధ పిల్లలకు ఆదుకున్న మహావ్యక్తి.అన్నారు. ఈ కార్య క్రమంలో. బి సి విద్యార్థి విభాగం.కామారెడ్డి ప్రధాన కార్యదర్శి లింగమయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘోర రోడ్డు ప్రమాదం మోటార్ సైకిల్ ని లారీ ఢీకొనడంతో బైక్ పై వస్తున్న ముగ్గురికి గాయాలు చికిత్స పొందుతూ ఒకరు మృతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలోని స్థానిక ఉగ్రవాయి మైసమ్మ వద్ద బైక్ పై వస్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న అతివేగంగా లారీ ఢీకొనడం తో వారికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షత గాత్రులను కామారెడ్డి లోని జిజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. చేసిన తర్వాత నాకు ల విజయకుమార్ తలకు బలమైన గాయం తగలడంతో కామారెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మిగతావారిని విలువైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించినట్లు వారు తెలిపారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకొని లారీని అదుపులోకి తీసుకొని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు దేవునిపల్లిఎస్సై రాజు తెలిపారు.



## పరుమళ్ళ గ్రామ అంబేద్కర్ సంఘం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్యలింగంపేట్**

లింగంపేట్ మండలంలోని పరుమళ్ళ గ్రామంలో మంగళ వారం నూతన అంబేద్కర్ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు గ్రామ అంబేద్కర్ అధ్యక్షు డు గంటల లక్ష్మణ్ తెలిపారు. గ్రామ ఉపాధ్యక్షులుగా రాజు గారి సాయి లు,ప్రధాన కార్యదర్శిగా లెగ్గల రాజు,సహాయ కార్యదర్శిగా గోపాల్, కోశా ధికారిగా మన్నె గంగారాం కార్యవర్గ సభ్యులుగా గంట బాబు, పద్మారావు, బాలరాజు, ఇస్తారిలను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## అడవి పంది దాడిలో గాయపడ్డ భాదితున్ని దేవి ఆసుపత్రి కి తరలించిన మాజీ సర్పంచ్ జంగిటి గురు ప్రతాప్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని అన్నాసాగర్గ్రామానికి చెందిన కొనగోళ్ళ సాయిబాబా పొలం వద్దకు వెళుతుంటే అడవి పంది దాడి చేసి గాయపరచడం తో బాధితున్ని ఎల్లారెడ్డి లోనీ దేవి హాస్పిటల్ లో అడ్మిట్ చెయ్యడం జరిగిందనీ మాజీ సర్పంచ్ జంగిటి గురు ప్రతాప్ తెలిపారు , చికిత్స పొందుతున్న సాయిబాబాను పరామర్శించి దేవి హాస్పిటల్ డాక్టర్ యశ్వంత్ రామచంద్ర గారి తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామగౌడ్ గ్రామ యువకులు ఉన్నారు